## ఆరోగ్యకార్డు కోసం దరఖాస్తు విధానం

## (ఫింఛనుదారు)

లాగిన్కావడానికి ముందే, కింది డాక్యుమెంట్లను, ఫొటోలను సిద్ధంగా వుంచుకోండి.

**స్వయంగా** ( స్కాన్డ్కాపీల ద్వారా):

- ఆధార్కార్డు / ఆధార్నమోదు రసీదు
- పింఛనుదారుకు చెందిన పింఛను చెల్లింపు ఆదేశం (తప్పనిసరి కాదు)
- ఐసీఏఓ తరహాలో తీయించుకున్న పాస్పోర్టు సైజ్ఫొటో డిజిటల్కాపీ (45 మిమీ। 35 మిమీ)
- వికలాంగులైనట్లయితే అంగవైకల్య ధ్రువీకరణ పత్రం

**ఆధారపడిన వారు** ( స్కాన్డ్కాపీల ద్వారా):

- ఆధార్కార్డు/ఆధార్నమోదు రసీదు
- ఐసీఏఓ తరహా పాస్పోర్టు సైజ్ఫొటో డిజిటల్కాపీ (45 మిమీ। 35 మిమీ)
- ఐదేళ్ల లోపు చిన్నారులైనట్లయితే జనన ధ్రువీకరణ పత్రం
- వికలాంగులైనట్లయితే అంగవైకల్య ధ్రువీకరణ పత్రం
- జీవిత భాగస్వామి ప్రభుత్వ ఉద్యోగి / పింఛనుదారు అయివుంటే, వారి సర్వీసు రిజిస్టర్/ పింఛను చెల్లింపు ఆర్డర్స్కాన్చేసిన కాపీలు

**ఇప్పుడు ఈ వెబ్సైట్కు లాగిన్అవండి:** www.ehf.gov.in

- తెరపై కుడివైపు ఎగువ భాగంలో వున్న 'సైన్ఇన్' పై క్లిక్చేయండి.
- మీ యూజర్ఐడీ, పాస్వర్డ్ఎస్టీఓ / ఏపీపీఓ వద్ద లభిస్తాయి, లేదా వాటిని 104 నెంబరుకు డయల్చేయడం ద్వారా '104 సేవాకేంద్రం' నుంచి పొందవచ్చు. (పింఛనుదారుల సూచనల్లోని స్టెప్3లో ఐటెం (బి) చూడండి)
- మీ యూజర్ఐడీ: మీ పింఛనుదారు ఐడీ (మీ ఎస్టీఓ వద్ద లభించేది)
- పాస్వర్డ్కూడా: మీ పింఛనుదారు ఐడీ (అంటే పైవిధంగానే యూజర్ఐడీ)
- ఇలా లాగిన్అవండి: ఉద్యోగి/పింఛనుదారు అనే డ్రాప్డౌన్జాబితా నుంచి 'ఫింఛనుదారు' అని ఎంపిక చేసుకోండి
- లాగిన్అయిన తర్వాత: మీ పాస్వర్డు మార్చుకోండి (మీ కొత్త పాస్వర్డ్తప్పనిసరిగా కనీసం 3 నుంచి 8 క్యారెక్టర్లలోపు వుండాలి. వాటిలో ఒక అక్షరం, ఒక అంకె, ఒక ప్రత్యేక సంకేతం (I/= వంటివి) తప్పనిసరిగా ఉండాలి.
- మీ మొబైల్నంబర్ను నమోదు చేయండి
- మీ ఈ-మెయిల్ఐడీని నమోదు చేయండి
- కొత్త పాస్వర్డ్మీ మొబైల్కు ఎస్ఎంఎస్/ఈ-మెయిల్ద్వారా అందుతుంది
- సైన్ఇన్చేశాక: ఎడమవైపు ఉన్న 'రిజిస్ట్రేషన్'పై క్లిక్చేయండి

- తర్వాత 'ఇనీషియేట్ట్రైల్కార్డ్'పై క్లిక్చేయండి
- ఇప్పుడు: ఆధార్సంఖ్య/ఆధార్నమోదు సంఖ్యపై క్లిక్చేయండి
- ఆధార్సంఖ్య/ఆధార్నమోదు సంఖ్యను కింద పేర్కొన్న విధంగా నమోదు చేయండి

ఎ) మీకు ఆధార్కార్డు ఉన్నట్లయితే ఆధార్నంబర్బాక్సులో 12 అంకెల సంఖ్యను నమోదు చేయండి

బి) మీ వద్ద ఆధార్నమోదు రసీదు మాత్రమే ఉన్నట్లయితే, రసీదు ఎడమ వైపున ఉన్న 14 అంకెల సంఖ్యను చూడండి. ఆ 14 అంకెల సంఖ్యను ఈహెచ్ఎస్ఈ-ఫారంలో గుర్తింపు వివరాల వద్ద నింపండి. ఉదా: మీ నమోదు సంఖ్య 1111/15210/02106 అనుకోండి. ఈ 14 అంకెల సంఖ్యను ఈహెచ్ఎస్ఈ-ఫారంలోని 'గుర్తింపు వివరాలు' కింద 11111521002106 గా నింపండి.

సి) రసీదులో కుడివైపు టైమ్స్టాంపుతో ఉన్న తేదీని గమనించండి: తేదీ (2 అంకెలు) / నెల (2 అంకెలు) / సంవత్సరం (4 అంకెలు), గంటలు (2 అంకెలు), నిమిషాలు (2 అంకెలు), సెకన్లు (2 అంకెలు), మొత్తం 14 అంకెలు.

డి) దీనిని పూర్తి వరుస సంఖ్యగా మార్చండి. తేదీని కుడి నుంచి ఎడమకు ఎలాంటి స్లాష్లు లేకుండా, అలాగే టైమ్ను కోలన్స్లేకుండా రాయండి: ఉదా: తేదీ: 11/08/2011 16:48:44 అయితే, దానిని 20110811164844 గా నమోదు చేయాలి

ఇ) ఈ సంఖ్యను 14 అంకెల నమోదు సంఖ్యకు కొనసాగింపుగా నమోదు చేయండి. ఈ 28 అంకెల నమోదు ఐడీ 14 అంకెల నమోదు సంఖ్య, తేదీ, టైమ్స్టాంపుతో రూపొందించబడింది. ఉదా: 1111152100210620110811164844

ఎఫ్) ఈ 28 అంకెల సంఖ్యను 'ఆధార్నమోదు సంఖ్య' బాక్సులో నమోదు చేయండి.

- ఇప్పుడు 'రిట్రీవ్డిటెయిల్స్'పై క్లిక్చేయండి
- మీకు దరఖాస్తు ఫారం కనిపిస్తుంది
- ఇక్కడ అవసరమైన వివరాలను నింపండి

***గమనిక: 'ఆధార్డేటాబేస్'లో నమోదైన జనన తేదీ దానంతట అదే జనన తేదీ కాలమ్లో కనిపిస్తుంది. దీనిని మార్చేందుకు వీలుండదు.***

***'ఆధార్డేటాబేస్'లో జనన తేదీ నమోదు కానట్లయితే, జనన తేదీని దరఖాస్తు ఫారంలోని జనన తేదీ కాలమ్లో స్వయంగా నమోదు చేయాలి.***

- వివరాలు నింపిన తర్వాత 'సేవ్' బటన్పై క్లిక్చేయాలి.
- అనంతరం 'యాడ్అటాచ్మెంట్స్'పై క్లిక్చేయాలి.

➢ అటాచ్మెంట్స్ను అప్లోడ్చేసే ముందు అవి 200 కేబీ లోపు సైజుండేలా చూసుకోండి. స్కానింగ్చేసేటప్పుడే మీరు రిజల్యూషన్ను తగ్గించుకోవచ్చు.

➢ ఎంఎస్ఆఫీస్పిక్చర్మేనేజర్లేదా ఎంఎస్పెయింట్లలోని 'ఎడిట్' ఆప్షన్ద్వారా పిక్చర్ను 200 కేబీ లోపు సైజుకు అనుగుణంగా కుదించవచ్చు.

➢ అటాచ్మెంట్లను తేలికగా గుర్తించేందుకు వీలుగా వాటికి స్పేస్లేదా స్పెషల్క్యారెక్టర్లు లేకుండా పేరుపెట్టడం మరువవద్దు.

- ఇప్పుడు 'యాడ్బెనిఫిషియరీ'పై క్లిక్చేయడం ద్వారా కుటుంబ సభ్యులను యాడ్చేయండి
- కుటుంబ సభ్యుల ఫొటో, ఆధార్కార్డు అప్లోడ్చేయండి
- నమోదు చేసిన వివరాలన్నీ సరిగ్గానే వున్నాయని తనిఖీ చేసుకోండి.

- ఒకవేళ అటాచ్మెంట్లలో తప్పులున్నాయని భావిస్తే, చెక్బాక్స్ను ఎంపిక చేసుకుని 'రిమూవ్అటాచ్మెంట్' ఆప్షన్ను క్లిక్చేసి, వాటిని తొలగించవచ్చు. తిరిగి బ్రౌజ్చేసి సరైన అటాచ్మెంట్ను సరైన చోటులో జతచేయవచ్చు.

**గమనిక:** 1) ఒకవేళ జీవిత భాగస్వామి రాష్ట్ర ప్రభుత్వోద్యోగి / పింఛనుదారు అయినట్లయితే ఆ వివరాలను దరఖాస్తులో కేటాయించిన ప్రదేశంలో నమోదు చేయాలి.

2) ఆన్లైన్ద్వారా మీరు సమర్పించిన దరఖాస్తు లోని మీ కుటుంబసభ్యుల వివరాలన్నిటికీ మీదే బాధ్యత. ఇందులో ఏదైనా సమాచారం తప్పు అని రుజువైతే క్రమశిక్షణ చర్యలకు గురవుతారని గుర్తించండి.

- నమోదు ఫారాన్ని 'సేవ్' చేయండి.
- 'సబ్మిట్అప్లికేషన్'పై క్లిక్చేసి, దరఖాస్తును సమర్పించండి.
- ఒక్కసారి 'సబ్మిట్అప్లికేషన్'పై క్లిక్చేసిన తర్వాత సమాచారంలో ఇక ఎలాంటి మార్పుచేర్పులు చేసేందుకూ వీలుండదు.
- మీ దరఖాస్తు సమర్పించగానే మీ మొబైల్ఫోన్కు కింది సందేశం వస్తుంది:

*'దరఖాస్తు విజయవంతంగా దాఖలు చేయబడింది. మీ ఆరోగ్యకార్డు నమోదు ఐడీ:.....: మీ సంతకంతో కూడిన దరఖాస్తు అప్లోడ్చేయడమే తరువాయి'*

- ఇప్పుడు దరఖాస్తు ఫారాన్ని 'ప్రింట్' చేయండి
- ప్రింట్చేసిన దరఖాస్తుపై సంతకం చేసి, దానిని స్కాన్చేయండి
- లాగిన్సెషన్ఎక్స్పైర్అయ్యే అవకాశాలు ఉన్నందున మీరు మరోసారి లాగిన్కావాల్సి రావచ్చు.
- 'యాడ్అటాచ్మెంట్' క్లిక్చేయడం ద్వారా సంతకం చేసిన దరఖాస్తును ఇప్పుడు అప్లోడ్చేయండి.
- ఇప్పుడు 'సబ్మిట్అప్లికేషన్ఫర్అప్రూవల్' బటన్ను క్లిక్చేయండి.

• మీ దరఖాస్తు ఎస్టీఓ/ఏపీపీఓ లాగిన్కు చేరుతుంది.

• ఇప్పుడు మీ మొబైల్ఫోన్కు కింది విధంగా మరో సందేశం అందుతుంది:

*'దరఖాస్తు విజయవంతంగా దాఖలు చేయడం జరిగింది. నమోదు ఐడీ.... ఎస్టీఓ / ఏపీపీఓ....కోడ్వద్ద పెండింగ్లో వున్నది'*

• ఒకవేళ ఎస్టీఓ/ఏపీపీఓ దరఖాస్తును తిరస్కరించినట్లయితే, మీ మొబైల్ఫోన్కు సందేశం వస్తుంది.

• అప్పుడు మీరు మరోసారి లాగిన్కావాల్సి ఉంటుంది. చిన్నచిన్న మార్పులైతే ఎడిట్చేయాల్సి ఉంటుంది. పెద్ద మార్పులైతే రీసెట్చేసి, మొత్తం వివరాలను తిరిగి నింపాల్సి ఉంటుంది.

• లబ్ధిదారు వివరాలు లేదా అటాచ్మెంట్లను 'సేవ్' ఆప్షన్క్లిక్చేసిన తర్వాతే మార్పుచేర్పులు చేసుకునేందుకు వీలవుతుంది. (లబ్ధిదారు వివరాలతో పాటు ఇప్పుడు 'యాడ్బెనిఫిషియరీ' ఆప్షన్, 'రిమూవ్' ఆప్షన్కనిపిస్తాయి).

• 'సబ్మిట్అప్లికేషన్'పై క్లిక్చేయండి.

• దరఖాస్తును ప్రింట్తీసుకుని, దానిపై సంతకం చేసి, స్కాన్కాపీని అప్లోడ్చేయండి.

• 'సబ్మిట్అప్రూవల్'పై క్లిక్చేయండి. మీ దరఖాస్తు ఎస్టీఓ / ఏపీపీఓ లాగిన్కు చేరుతుంది.

- మీరు సంతకం చేసిన దరఖాస్తు అసలు ప్రతి ఎస్టీఓ / ఏపీపీఓకు చేరుతుంది.
- మీ దరఖాస్తును ఎస్టీఓ/ఏపీపీఓ ఆమోదించినట్లయితే, మీకు 'ఆరోగ్యకార్డు నమోదు దరఖాస్తు ఎస్టీఓ / ఏపీపీఓ...కోడ్ఆమోదించడం జరిగింది' అనే సందేశం వస్తుంది.
- మీ ఆరోగ్యకార్డు సిద్ధమైన వెంటనే, మీ మొబైల్ఫోన్కు / ఈ-మెయిల్కు సమాచారం అందుతుంది.

(తాత్కాలిక / శాశ్వత ఆరోగ్యకార్డు వివరాల కోసం పింఛనుదారుల లాగిన్సూచనలను చూడండి)